



# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 19-06-2024 సంపుటి : 06 సంచిక : 273 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'నీట్' వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్




ఉన్నా?దానిని సకాలంలో పరిష్కరించాలని, పరీక్షల నిర్వహణ ఏజెన్సీ ఎన్ టిఏ కు సుప్రీంకోర్టు ఆదేశించింది.న్యూఢిల్లీ: వైద్య విద్యా కోర్సు ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీ జరిగాయన్న వార్తలున్నాయి. దీనిపై సుప్రీంకోర్టు మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా? దానిని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది."న్యాయంగా వ్యవహరించాలి. తప్పు జరిగితే అంగీకరించాలి. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది" అని సుప్రీంకోర్టు , జాతీయ పరీక్ష మండలి( ఎన్ టిఏ)కు తెలిపింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఎంత కఠినంగా శ్రమిస్తారో మరచిపోకూడదని పేర్కొంది.ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన 'నీట్' పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ పై న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్ విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. సకాలంలో ఎన్ టిఏ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.

## ఎన్డీయే కూటమిలో అసంతృప్తి.. మోదీ శిబిరంలోని నేతలు మాతో టచ్‌లో ఉన్నారు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, జూన్ 18,కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ సాధించడంలో విఫలమైన మోదీ ప్రభుత్వంలోని ఎన్డీయే కూటమిలో ప్రస్తుతం అసంతృప్తి నెలకొందన్నారు. కూటమి తన మనుగడ కోసం కష్టపడుతోందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మోదీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో ఉన్నారంటూ బాంబు పేల్చారు.యూకే ఫైనాన్షియల్ టైమ్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ శిబిరంలోని కొందరు నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. ప్రస్తుతం కూటమి మనుగడ కోసం కష్టపడుతోంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూలదోయొచ్చు' అని వ్యాఖ్యానించారు.ఇదిలా ఉ ండగా.. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సారి ఇతరులపై ఆధారపడిన విషయం తెలిసిందే. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. ఇటీవలే వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది. ఇదే సమయంలో ఇండియా కూటమి పార్టీలకు 230కి పైగా సీట్లు రావడం మోదీ దూకుడుకు అడ్డుకట్ట పడినట్లైంది. ఇక చేసేదేమీ లేక కూటమి నేతల మద్దతుతోనే మోదీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# సచివాలయంలో డిప్యూటీ సిఎం సందడి





పవన్ కళ్యాణ్‌ను సాదరంగా ఆహ్వానించిన సిఎం చంద్రబాబు
ఏకాంతంగా పలు అంశాలపై చర్చ
తన కార్యాలయ సిబ్బందితో పరిచయం
క్యాంప్ కార్యాలయం పరిశీలించిన పికె



అమరావతి,జూన్18(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను చూడటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంకు సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేషీలో కూర్చోని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్.. 'మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటీ కావడంతో ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రేపు బాధ్యతలు తీసుకోనున్న విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో పవన్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. సచివాలయంలోకి మునుపెన్నడూ రాని పవన్ కల్యాణ్.. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచివాలయం వెళ్లే దారులు మొదలుకుని లోపలికి అడుగుపెట్టేంతవరకూ అడగడుగునా ఘన స్వాగతం పలికారు. పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పూలాభిషేకంతో ఆహ్వానించారు. మందడంలో చెక్కతో చేసిన నాగలిని పవన్‌కు కానుకగా రైతులు చేశారు. అనంతరం సచివాలయంకు వెళ్లిన పవన్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిప్యూటీ సీఎం.. సచివాలయంలో సెకండ్ బ్లాక్‌కు వెళ్లి తన చాంబర్‌ను పరిశీలించారు.

తొలుత అధికారులను పరిచయం చేసుకున్న పవన్.. ఆ తర్వాత మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఈ ముగ్గురూ కలిసి సీఎం చంద్రబాబు చాంబర్‌కు వెళ్లి సమావేశమయ్యారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు.

## హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు

మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా
గంగామాత దత్తతతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
20వేల కోట్లు విడుద లచేసిన ప్రధాని మోడీ



వారణాసి,జూన్18 : గంగా మాత తనను దత్తత తీసుకు ందని, అందుకే తాను వారణాసివా సుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవ డమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు.ఎ ప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజ కవర్గంలో మంగళవా రంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం- కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లా డుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెం టనే రైతులు, పేదలకు సంబంధి ంచిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయ వంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేం దుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు.

## 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### తొలిరోజు శాసనసభ్యుల ప్రమాణం 22న స్పీకర్ ఎంపిక ఉండే ఛాన్స్

అమరావతి,జూన్18(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 21, 22 తేదీల్లో జరుగనున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నెల 24 నుంచి జరుగుతాయని ప్రకటించి నప్పటికీని సమావేశాల తేదీని సమావేశాల మొదటి రోజు కొత్తగా ఎన్నికైన 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం, మరుసటి రోజు శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెండోసారి పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పోటీ చేసి మొదటి సారి అధికారంలో రాగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగా పోటీచేసి ఓడిపోయింది. వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం 175కు 151 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టింది.

## నేడు వైసిపి విస్తృతస్థాయి సమావేశం

తాడేపల్లి వేదికగా పార్టీ ఓటమిపై పోస్టుమార్టమ్
అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ



అమరావతి,జూన్18 : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసీపీ..తాజా పరిస్థితిపై పోస్టుమార్టం మొదలుపెట్టింది. తమదే అధికారమని, విశాఖలోనే ప్రమాణం అటంఊ జగన్ కుండబద్దలు కొట్టి చెప్పారు. లక్షల కోట్లు అప్పులు చేసి, ప్రజల ఖాతాల్లో వేసినా ప్రజలు నమ్మలేదు. ఈ క్రమంలో వరుస సమావేశాలతో తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో జగన్ బిజిబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం అవుతున్నారు. ఈ నెల 19న బుధవారం వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కూడా క్యాంప్ ఆఫీస్ వేదిక కానుంది. ఈ కీలక సమావేశానికి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలతో పాటు, ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు అందర్నీ హైకమాండ్ ఆహ్వానించింది. వీరితో పాటు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీచేసిన అభ్యర్థులను కూడా ఆహ్వాని స్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సమావేశంలో వైఎస్ జగన్ పరాజయానికి కారణాలను సమీక్షించనున్నారు. ఎవరెవరు ఎటు అడుగులు వేస్తారనే విషయంపై పూర్తి స్పష్టత కూడా రానుంది. అయితే ఎవరున్నా, లేకున్నా.. జీరోతోనే వైసీపీ మొదలైందన్న విషయాన్ని వైసీపీ నేతలు కొందరు గుర్తు చేస్తూ, సోషల్ మీడియాలో చెప్పుకుంటున్న పరిస్థితి. అసలే ప్రతిపక్ష హోదా లేదు.. ఇక ఉన్న ఎమ్మెల్యేల్లో ఎవరైనా జంప్ అయితే ఏంటి పరిస్థితి..? అనేదానిపై ఒకింత గందరగోళంగానే ఉందని తెలుస్తోంది. ఎంత మంది జగన్‌తో ఉన్నారనే దానిపై సమావేశాల తరవాత పూర్తి స్పష్టత వచ్చేయనుందన్న మాట. వాస్తవానికి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు టీడీపీతో, ఒకరిద్దరు ఎంపీలు బీజేపీలోకి టచ్‌లోకి వెళ్లినట్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి.

# సంపాదకీయం

బుధవారం 19-06-2024

## నేరచరితులే పాలకులైతే...

ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది. అయితే, మన ఎన్నికల్లో అంగబలం, అర్థబలం లేనిదే పోటీ చేయటం సాధ్యమేనా? ఒకవేళ ప్రజాబలాన్ని నమ్ముకుని బరిలో దిగితే ఏమవుతుంది? వంటి ప్రశ్నలకు జవాబులేమిటో మనందరికీ స్పష్టంగా తెలుసు. ఒకప్పుడు సమాజంలో గౌరవ మర్యాదలు, సేవాభావం, నిజాయితీ ఉన్న నేతలు పావలా ఖర్చు లేకుండానే చట్టసభలకు ఎన్నికై ప్రజాసేవ చేసేవారు. కానీ, నేడు అర్థబలం, కులబలం ఉన్న నేతలో చట్టసభలకు ఎన్నిక కాగలుగుతున్నారు. తాజాగా నేర చరిత్ర కూడా అభ్యర్థి ఎంపిక విషయంలో ఒక అదనపు అర్హతగా మారుతోందేమోననే అనుమానాలు వస్తున్నాయి. హత్యలు, మానభంగాలు, వంటి తీవ్రనేరాలకు పాల్పడి, కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా నిస్సంకోచంగా చట్టసభలకు పోటీచేయటమే గాక గెలిచి, మంత్రులు కావటాన్నీ నేడు మనం చూస్తున్నాం. తాజాగా జరిగిన 18 లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల నేపథ్యాలపై విడుదలైన తాజా జాతీయ నివేదికలను గమనిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోంది. లోక్‌సభలోని 545 స్థానాలకు ఈసారి మొత్తం 8,360 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో 1,333 మంది జాతీయ పార్టీల తరపున, 532 మంది ప్రాంతీయ పార్టీల నుంచి పోటీపడగా, 2,580 మంది రిజిస్టర్డ్ పార్టీల నుంచి బరిలో నిలిచారు. వీరుగాక 3,915 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా ఈసారి తమ అదృష్టాన్ని పరిశీలించుకున్నారు. వీరిలో 8,337 మంది అఫిడవిట్లను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ సంస్థలు పరిశీలించి ఒక నివేదికను విడుదల చేసింది. దాని ప్రకారం.. బరిలో నిలిచిన వారిలో 20 శాతం (1,643) మంది మీద క్రిమినల్ కేసులున్నాయి. వారిలో 1,190 మందిపై అత్యాచారం, హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై దాడి వంటి తీవ్రమైన కేసులున్నాయి. క్రిమినల్ కేసులున్న అభ్యర్థుల సంఖ్య 2019 లోక్‌సభ ఎన్నికల్లో 1,500 కాగా ఈసారి 1,643కు పెరిగింది.పార్టీల పరంగా చూస్తే.. నేర చరిత్ర గల అభ్యర్థుల విషయంలో బీజేపీ ముందువరుసలో నిలిచింది. ఆ పార్టీ నుంచి పోటీ చేసిన 440 మందిలో 191 మంది నేర చరితులే కాగా కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన 327 మంది అభ్యర్థుల్లో 143 మందికి నేర చరిత్ర ఉంది. బీఎస్పీ నుంచి 487 మంది పోటీ చేయగా వారిలో 63 మంది, సీపీఎం 52 మంది అభ్యర్థుల్లో 33 మందికి నేర చరిత్ర ఉంది. 3915 మంది ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో 550 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న వారే. రాష్ట్రాల వారీగా చూసినప్పుడు, ఈ జాబితాలో కేరళ ముందువరుసలో ఉంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తున్న నాలుగు ప్రధాన పార్టీల నుంచి మొత్తం 53 మంది బరిలో ఉంటే.. వారిలో 34 మంది నేరచరితులేనని 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ)' తెలిపింది. వీరిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 12 మంది చొప్పున, తొమ్మిదిమంది బీఆర్ఎస్ అభ్యర్థులు, ఒక మజ్లిస్ పార్టీ అభ్యర్థి ఉన్నారు. ఆర్జేడీ, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ అభ్యర్థుల్లో 40 శాతం మంది ఏదో ఒక నేరానికి పాల్పడిన వారేనని ఈ నివేదిక తెలిపింది. 2009లో గెలిచిన ఎంపీలలో 30శాతం మందికి నేర చరిత్ర ఉండగా, 2014లో ఎన్నికైన వారిలో 34 శాతం మంది మీద క్రిమినల్ రికార్డులున్నాయి. 2019 నాటికి ఇది 43 శాతానికి పెరగగా, ప్రస్తుత లోక్‌సభ ఎంపీల్లో ఏకంగా 46 శాతానికి పెరిగింది. 18వ లోక్‌సభకు ఎన్నికైన బిజెపి ఎంపీల్లో 39 శాతం మంది నేర చరిత్ర కలిగి ఉండగా, కాంగ్రెస్ ఎంపీలలో 49శాతం, టిడిపి ఎంపీల్లో 50శాతం, వైసిపి ఎంపీల్లో 25శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నారు.చట్టసభల్లో నేరచరితులు అడుగుపెట్టకుండా ఉండాలనే ఉద్దేశంతో గతంలో తెచ్చిన ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8 (3) ప్రకారం ఒక వ్యక్తి నేరం చేసినట్లు నిర్ధారణై, రెండేళ్లకు పైబడి శిక్ష పడితే సదరు వ్యక్తి జైలు నుంచి విడుదలైన తేదీ నుంచి ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడవుతాడు. అయితే ఈ చట్టం కట్టుదిట్టంగా ఉన్నా, సత్వర న్యాయం అందని కారణంగా, వారు చేసిన నేరానికి కోర్టులు తగిన శిక్ష విధించినప్పుడే ఈ రూల్ అమలవుతోంది. ఈ విచారణ కాలంలోనే నేరగాళ్లు చట్టసభలకు పోటీచేసి, చట్ట సభల సభ్యులుగా చట్టాలను రూపొందిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో వీరు మంత్రులు కూడా కాగా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో హోం మంత్రులుగానూ బాధ్యతలు చేపట్టారు. ఈ దుస్థితిని ప్రస్తావిస్తూ చార్జిషీటు దాఖలైన వారిని అనర్హులుగా ప్రకటించాలని గతంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే.. చట్టాలు చేయటం తన పని కాదనీ, అలాంటి చట్టాన్ని తీసుకురావాల్సిన బాధ్యత పార్లమెంటుదేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ క్రమంలోనే.. ఎంపీ, ఎమ్మెల్యేల మీదున్న క్రిమినల్ కేసుల సత్వర విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలంటూ ఏడేళ్ళ కిందట సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా పరిస్థితిలో ఆశించిన మార్పేమీ రాలేదు.మనలో చాలామంది చట్టసభలలోకి నేర చరితులు అడుగుపెట్టకుండా అడ్డుకునే బాధ్యత రాజ్యాంగ సంస్థలదేనని చేతులు దులుపుకుంటున్నాం గానీ, వారికి ఓటు వేసి చట్టసభలకు పంపుతున్నది మనమేనని గుర్తించలేకపోతున్నాం. ఓటర్లకు పలు తాయిలాలు ఎరచూపి ఎలాగోలా ఎన్నికల్లో నెగ్గుతున్న నేతల కుట్రలను గమనించైనా జనంలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అప్పుడే స్వచ్ఛ చరిత్రగల, సమర్థవంతులైన నేతలు చట్టసభలకు ఎన్నిక కాగలుగుతారు.


## భూమా శోభ ఘాట్ లో నివాళులర్పించిన ఎమ్మెల్యే అఖిలప్రియ




ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 18 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మొదటిసారిగా పట్టణానికి రావడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. విజయవాడ నుంచి తమ్ముడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తో కలిసి ఆళ్లగడ్డకు చేరుకున్నారు. అనంతరం పట్టణ శివారులోని భూమా ఘాటుకు చేరుకొని స్వర్గీయ భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి లకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భూమా ఘాటు నుంచి కందుకూరు రోడ్డు, పాత బస్టాండు , టిబి రోడ్డు మీదుగా ఎమ్మెల్యే స్వగృహం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. టాపు లేని జీపుపై ప్రజలకు అఖిల ప్రియ అభివాదం చేస్తూ, కరచాలనం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చాగలమర్రి మాజీ సర్పంచ్ అన్సర్ భాష,మౌలాలి, జెట్టి నాగరాజు, హసీం, గఫార్ బాషా, షాబూల్ , నూర్ భాషా, కాంట్రాక్టర్ నన్నే బై గారి జిలాని, అనంత రామ సుబ్బారెడ్డి తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో 46 బాధితులకు న్యాయం చేయాలి.. బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్ : జీవో 46 బాధితులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవో 46 బాధితులతో రేవంత్ చర్చలు జరపాలని రాకేశ్ రెడ్డి కోరారు. జీవో 46 బాధితుల పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చేందుకు సచివాలయానికి వెళ్లిన రాకేశ్ రెడ్డిని పోలీసులు అనుమతించలేదు. సచివాలయం గేటు బయటనే వినతిపత్రంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి పీఆర్ స్టంట్ మీద ఉన్న సోయి ప్రజా సమస్యలపై లేదు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, గురుకుల టీచర్లు ఆందోళనలు చేస్తుంటే పట్టింపు లేదు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. 60 మార్కులు ఉన్నవారికి ఉద్యోగం వచ్చింది.. కానీ 90 మార్కులు వచ్చిన వారికి రాలేదు. జీవో 46 బాధితులు కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. బాధితుల పక్షాన సీఎస్‌ను కలిసేందుకు వస్తే అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు. 10 రోజులుగా ఇదే వైఖరి.. ఈ ప్రభుత్వానికి చెప్పినా.. గోడకు చెప్పినా ఒక్కటే. అందుకే వినతిపత్రం సచివాలయం గోడకు అంటించి నిరసన తెలిపాం. తాను చట్టసభల్లో లేకున్నా జనసభల్లో ఉంటా. బాధితుల పక్షాన నిలబడుతా. జీవో 46 బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. వారి పక్షాన పోరాటం చేస్తాం. రేవంత్ ప్రభుత్వం జీవో 46ను వెనక్కి తీసుకోవాలి లేదా సవరించాలి అని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.



## తెలంగాణ గవర్నర్ గా కిరణ్ కుమార్ రెడ్డి...?



హైదరాబాద్, జూన్ 18, (న్యూస్ పల్స్)ఈ ఎన్నికల్లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఓడిపోయారు. రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి చేతిలో 76 వేల ఓట్లతో ఓటమి చవిచూశారు. బిజెపి నుంచి ఆరుగురు పోటీ చేయగా.. ముగ్గురుకి ఓటమి ఎదురైంది. అందులో కిరణ్ కుమార్ రెడ్డి ఒకరు. అయితే రాజంపేట నియోజకవర్గం క్రిటికల్ అని తెలిసినా కిరణ్ రంగంలోకి దిగారు. అయితే ఆయన ఓడిపోయినా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఏపీలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. అటు సోదరుడు కిషోర్ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఇటువంటి తరుణంలో కిరణ్ కుమార్ రెడ్డి సేవలను వేరే విధంగా వినియోగించుకోవాలని బిజెపితో పాటు చంద్రబాబు భావిస్తున్నారు.చిత్తూరు జిల్లాలో నల్లారి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ నేపథ్యం. సుదీర్ఘకాలం ఆ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన కిరణ్ పలుసార్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెక్ చెప్పడంతో ఎప్పుడూ మంత్రి పదవి దక్కలేదు. రాజశేఖర్ రెడ్డి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. అనూహ్యంగా స్పీకర్ పదవి కిరణ్ కుమార్ రెడ్డికి వరించింది. 2010లో రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య సీఎం అయ్యారు. కొద్ది రోజులకే ఆయనను మార్చి స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ అవకాశం ఇచ్చింది. మూడేళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా కిరణ్ వ్యవహరించారు. ఉమ్మడి ఏపీకి ఆయనే చివరి సీఎం.రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీతో విభేదించారు కిరణ్ కుమార్ రెడ్డి. సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. 2014ఎన్నికల్లో పోటీ చేశారు. ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయారు. అయితే ఓట్లు చీల్చి వైసిపి ఓటమికి కారణమయ్యారు. అక్కడ నుంచి పొలిటికల్ గా సైలెంట్ అయ్యారు. 2019 ఎన్నికల్లో సైతం కనిపించలేదు. కానీ ఈ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరారు. కానీ ఎక్కువ రోజులు అక్కడ ఇమడ లేకపోయారు. బిజెపి హై కమాండ్ పెద్దల పిలుపు మేరకు ఆ పార్టీలో చేరారు. ఏపీలో పొత్తుల్లో భాగంగా రాజంపేట ఎంపీ స్థానం నుంచి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థి మిధున్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. అయితే అటు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం, ఇటు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విజయం సాధించడంతో కిరణ్ కు మంచి ఛాన్స్ ఇవ్వాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. కిరణ్ విషయంలో చంద్రబాబు సైతం సుముఖంగా ఉండడంతో ఆయన పేరును గవర్నర్ పోస్ట్ కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంపై కిరణ్ కు మంచి పట్టు ఉంది. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళ సై తిరిగి రాజకీయాల్లో ప్రవేశించారు. తమిళనాడు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. తెలంగాణలో బిజెపి ఎనిమిది ఎంపీ సీట్లను గెలుచుకుంది. ఈ తరుణంలో రాష్ట్రంపై సమగ్ర అవగాహన ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గవర్నర్ అయితే బిజెపికి తప్పకుండా ప్రయోజనం చేకూరుతుంది.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే బండారి

చర్లపల్లి, జూన్ 18 : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మన బడి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.ఇల్లు లాంటి భూమాతను ఆరోగ్యకరంగా, ఆకు పచ్చగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో పర్యావరణంలో మార్పులు, కాలుష్య భూతమే ప్రపంచ మానవాళికి పేను సవాలుగా మారబోతుందన్నారు. ప్రమాదాన్ని గుర్తించి మొక్కలను నాటడంతో పాటు నిషేధిత ప్లాస్టిక్ వినియోగిం చకుండా విద్యార్థులు కాలనీల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు బాపురెడ్డి, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, గుమ్మడి జంపాల్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కేబుల్ కిరణ్ ను పరామర్శించిన సుబ్బారెడ్డి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూన్ 18 డోన్ పట్టణంలో టిడిపి పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటీకేబుల్ కిరణ్ కాలు ఫ్రాక్చర్ కావడంతో వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ గారితో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన....




ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 18 విభారె న్యూస్ :- పట్టణంలోని శ్రీ శారద శిల్పకళా మందిరం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ నరసింహ, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శిల్ప కళాకారులకు, స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా అందజేశారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, ఆరోగ్య విస్తరణ అధికారి వంగాల దస్తగిరి రెడ్డి లు మీడియాతో మాట్లాడుతూ ఈ శిబిరంలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి టీబీ సమస్యలు రాకుండా వాక్సినేషన్ ను కూడా వేయడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో చక్కని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో బీసీజి వ్యాక్సిన్ ను టీబీ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ హెల్త్ సూపర్వైజర్ శాంతి ప్రసన్న, టీబీ విభాగం సూపర్వైజర్ పవన్ కుమార్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శివ చంద్రారెడ్డి, శారదా శిల్పకళా మందిరం శిల్పాచార్యులు దురగడ్డ రవీంద్ర చారి, సావిత్రమ్మ, దురగడ్డ శేఖరాచారి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ అమ్ముల పొదిలోకి నాగాస్త్రం

న్యూఢిల్లీ, జూన్ 18, (న్యూస్ పల్స్) రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక ముందడుగు పడింది. తొలిసారి స్వదేశీయంగా రూపొందించిన ఆత్మహుతి డ్రోన్ నాగాస్త్రం-1 భారత ఆర్మీ అమ్ములపొదిలో చేరింది. నాగ్ పూర్ లోని సోలార్ ఇండస్ట్రీకి చెందిన ఎకనామిక్స్ ఎక్స్ ప్లోజివ్ లిమిటెడ్ ఈఈఎల్ ఈ మానవరహిత విమానం యూఏవీ డ్రోన్లను తయారు చేసింది. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లోని క్లిష్టమైన ప్రాంతాల్లో వాడేందుకు వీలుగా ఈ డ్రోన్లకు ఆర్డర్ ఇచ్చింది ఆర్మీ. మొత్తం 480 యూఏవీలకు ఆర్డర్ ఇవ్వగా, తొలి విడతలో 120 డ్రోన్లు సరఫరా చేశారు.కశ్మీర్ లోని పుల్గావ్ ఆయుధ డిపోకు ఈ డ్రోన్లను తరలించారు. 9 కేజీల బరువుండే ఈ పోర్టబుల్ డ్రోన్.. గాలిలో ఏకధాటిగా 30 నిమిషాలు ఎగరగలదు. 30 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాన్ని చేధించగలదు. ఒక కిలో బరువు పేలుడు పదార్థాలను మోసుకెళ్లగల సామర్థ్యం ఈ డ్రోన్ సొంతం. జీపీఎస్ ఆధారంగా పని చేసే ఈ డ్రోన్.. లక్ష్యాలపై కచ్చితత్వంతో దాడి చేస్తుంది. ఎలక్ట్రిక్ ప్రపల్షన్ సిస్టమ్ కారణంగా నాగాస్త్రం-1 తక్కువ శబ్దంతో ప్రయాణిస్తుంది. ఇది 200 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఎగిరితే శత్రువుకు దీన్ని గుర్తించడం కూడా కష్టమే. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం ఎక్కువైంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో పాటు అజర్ బైజాన్, అర్మీనియా వివాదం, సిరియా సంఘర్షణలు, సౌదీలోని చమురు నిక్షేపాలపై దాడులకు డ్రోన్లనే ఎక్కువగా వాడుతున్నారు. మన దేశ ఉత్తర సరిహద్దుల్లోనూ తరుచూ డ్రోన్లు ఎగురుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు మన ఆర్మీ కూడా డ్రోన్ ఆయుధాలను సమకూర్చుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ మానవరహిత డ్రోన్లను సమకూర్చుకుంది. వీటి ద్వారా పాక్, చైనా సరిహద్దుల్లో శత్రు మూకల కదలికలను అరికట్టవచ్చని చెబుతున్నారు.

# అమరావతి ఆంధ్రప్రదేశ్ కు ఆర్థిక భరోసా

విజయవాడ, జూన్ 18, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి పలు రంగాలు గణనీయమైన వృద్ధిని, అభివృద్ధిని సాధిస్తాయని భావిస్తున్నారు. అమరావతి ఆశాజనక భవిష్యత్తుపై నిపుణులు, పారిశ్రామికవేత్తలు లైవ్ మింట్ తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), టూరిజం రంగాలు అత్యధిక వృద్ధిని నమోదు చేయనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాల వలసలకు ఊతమిచ్చేలా సౌకర్యాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ తక్షణ ప్రాధాన్యమని నిపుణులు అభిప్రాయపడ్డారు. అమరావతి టోపోగ్రాఫికల్ స్థానం స్థిరమైన, ప్రణాళికాబద్ధమైన, హరిత నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రేరణ ఇస్తుందని భావిస్తున్నారు. ఈవై ఇండియా పార్ట్నర్, ఎకనామిక్ డెవలప్మెంట్ అడ్వైజరీ లీడర్ ఆదిల్ జైదీ మాట్లాడుతూ.. కృష్ణా నది ఒడ్డున ఉన్న అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ కు ఎనలేని ఆర్థిక భరోసాను ఇస్తుందన్నారు. అమరావతిని గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నామని, అంటే ఆధునిక పట్టణ ప్రణాళిక, సుస్థిరతలో ముందంజలో ఉంటుందని గుర్తించాలన్నారు. నగరం డిజైన్ స్మార్ట్ సిటీ లక్షణాలను కలిగి ఉంది, ఇది అద్భుతమైన వృద్ధిని చూసే రంగం అన్నారు. స్మార్ట్ సిటీ టెక్నాలజీ జీవన నాణ్యతను పెంచడమే కాకుండా సృజనాత్మకత, సుస్థిరతకు విలువ ఇచ్చే వ్యాపారాలను కూడా ఆకర్షిస్తుంది. ఐటీ రంగ సామర్థ్యాన్ని ఆదిల్ జైదీ వివరించారు. అమరావతిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉందని, పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఐటీ పార్కులు, స్టార్టప్ లు, స్థాపించిన టెక్ కంపెనీలకు ప్రత్యేక స్థలాలను అభివృద్ధి చేయడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, నగరంలో టెక్ ఇన్నోవేషన్ కు శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుందని జైదీ అభిప్రాయపడ్డారు. విద్యారంగం వృద్ధి అవకాశాలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ స్థాయి విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేసే ప్రణాళికలతో అమరావతి నాలెడ్జ్ హబ్ గా నిలుస్తుందన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికుల పరంగా టెక్నాలజీ, హెల్త్ కేర్, ఇంజినీరింగ్ సహా వివిధ పరిశ్రమలకు ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను చేకూరుస్తుంది. అమరావతి మాస్టర్ ప్లాన్ పై గ్రాంట్ థార్న్ టన్ భారత్ పార్ట్నర్ తేజిందర్ గుప్తా అవగాహన కల్పించారు. వ్యూహాత్మక పెట్టుబడులు, పక్కా ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అమరావతి గణనీయమైన ఆర్థిక పునరుజ్జీవనానికి నాంది పలికిందని గుప్తా పేర్కొన్నారు. నిర్దిష్ట పరిశ్రమలు, సేవలకు అనుగుణంగా తొమ్మిది థీమ్ సిటీలను వివరించే నగర మాస్టర్ ప్లాన్ దాని అభివృద్ధి బ్లూప్రింట్ కు మూలస్తంభం అన్నారు. గుప్తా వ్యవసాయ రంగాన్ని కూడా హైలైట్ చేశారు. అమరావతిలో సారవంతమైన భూమి, అనుకూల వాతావరణం వరి, పత్తి, వివిధ పండ్ల సాగుకు అనువుగా ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం, కచ్చితమైన వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టడం ద్వారా అమరావతి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అంచనా వృద్ధిని సద్వినియోగం చేసుకోవచ్చని గుప్తా అభిప్రాయపడ్డారు. టూరిజం గురించి గుప్తా మాట్లాడుతూ, "అమరావతిలో పర్యాటకానికి గణనీయమైన సామర్థ్యం ఉంది, ఆంధ్రప్రదేశ్ వార్షిక వృద్ధి రేటు 10% ఉంటుందని అంచనా. ఆతిథ్య మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పర్యాటక అనుభవాన్ని పెంపొందిస్తాయని, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని, ఉద్యోగ కల్పనకు ఊతమిస్తాయని చెప్పారు. అవలోన్ కన్సల్టింగ్ పార్ట్నర్ ప్రేమ్ చంద్ చంద్రశేఖరన్ వివిధ రంగాల ప్రభావంపై చర్చించారు. అమరావతిని రాజధానిగా ప్రకటించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాల నివాసాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ తక్షణ ప్రాధాన్యత. రియల్ ఎస్టేట్, రిటైల్, హాస్పిటాలిటీ, ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ రంగాల్లో వృద్ధికి ఇది దోహదపడుతుందన్నారు. బెంగళూరులో నీటి సంక్షోభం తీవ్రతరం కావడంతో భారతదేశంలోని సిలికాన్ వ్యాలీలోని పలువురు టెక్ నిపుణులు తాత్కాలికంగా తమ స్వస్థలాలకు మకాం మార్చారు. ఈ మార్పు తీవ్రమైన నీటి కొరత వల్ల పట్టణ దుస్థితిని నొక్కిచెప్పింది, ఇది నగరంలో జనజీవనాన్ని మరింత అస్థిరంగా మార్చింది. పెరుగుతున్న సంక్షోభం నుంచి తప్పించుకునేందుకు బెంగళూరులోని టెక్ ఉద్యోగులు తమ సొంత నగరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. సిలికాన్ సిటీ నీటి ఎద్దడితో సతమతమవుతుంటే అమరావతిలో నీరు పుష్కలంగా కనిపిస్తోంది. ఇది అమరావతికి పరిశ్రమల తరలింపునకు దారితీస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. జలవనరుల పాత్రపై నారెడ్కో అధ్యక్షుడు జి.హరిబాబు మాట్లాడుతూ.. వచ్చే 150 ఏళ్ల పాటు ఈ నగరం సుస్థిరంగా మనుగడ సాగించాలన్నదే తమ లక్ష్యమన్నారు. భమ్ డ్యామ్, ఎగువ వార్ధా డ్యామ్, మల్ఖేడ్ డ్యామ్ కొత్త రాజధానికి వచ్చే 100 సంవత్సరాల పాటు స్థిరమైన నీటి సరఫరా ఉండేలా చూస్తాయని, అమరావతిలో మౌలిక సదుపాయాలకు తోడ్పడుతుందని చెప్పారు. అమరావతి జలవనరుల సుస్థిరతను బాబు నొక్కిచెప్పారు: "మేము నీటి గురించి మాట్లాడుతున్నప్పుడు, మనకు మూడు వనరులు, మూడు ఆనకట్టలు ఉన్నాయి. ఇప్పుడు పోలవరం నిర్మాణంలో ఉంది. పోలవరం నుంచి కృష్ణా బ్యారేజీ, ప్రకాశం బ్యారేజీకి సుమారు 75 టీఎంసీల నీటిని తీసుకోవచ్చు. అక్కడ కొరత ఏర్పడితే 300 టీఎంసీల నీరు ఉన్న సాగర్ ప్రాజెక్టు ఉందని, అది కూడా తాగునీటి అవసరాల కోసం ప్రకాశం బ్యారేజీకి కొంత నీటిని విడుదల చేస్తుందన్నారు. పులిచింతల ప్రాజెక్టు ఉందని, అక్కడ 48 టీఎంసీలు లోడ్ అవుతాయని, అది కూడా ఈ ప్రయోజనానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అంటే మూడు ఆనకట్టలు, రెండు నదులు, మూడు ఆనకట్టలు అమరావతికి నీటిని ఇస్తాయి. కాబట్టి వచ్చే 100 ఏళ్లలో ఏ సమయంలోనూ నీటి కొరత లేని ఏకైక నగరం ఇదే. ఇన్స్టిట్యూట్ ఫర్ ఎనర్జీ ఎకనామిక్స్ అండ్ ఫైనాన్షియల్ అనాలిసిస్ (ఐఈఈఎఫ్ఏ) ఎనర్జీ స్పెషలిస్ట్ చరిత్ కొండా సుస్థిర అభివృద్ధి అంశానికి ప్రాధాన్యమిచ్చారు. అమరావతిని మొదటి నుంచి సుస్థిర స్మార్ట్ సిటీగా భావిస్తున్నామన్నారు.

## వయనాడ్ నుంచి ప్రియాంక

తిరువనంతపురం, జూన్ 18, (న్యూస్ పల్స్)కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ గత లోక్ సభ ఎన్నికల్లో తాను గెలిచిన రెండు సీట్లలో ఒకదాన్ని వదులుకోవాల్సి ఉండగా.. కేరళలోని వయనాడ్ సీటును వదులుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇకపై తాను ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలీ ఎంపీగానే కొనసాగుతానని వెల్లడించారు. రాయ్ బరేలీ పార్లమెంటు నియోజకవర్గం గాంధీల ఫ్యామిలీకి తొలి నుంచి కంచుకోటగా ఉంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఖాళీ అవనున్న వయనాడ్ పార్లమెంటు నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. ఈ ఉప ఎన్నికలో ప్రియాకా గాంధీ వాద్రా పోటీ చేయనున్నట్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ ఉప ఎన్నిక ద్వారానే ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి ప్రియాంకా గాంధీ అడుగు పెట్టబోతున్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కాస్త భావోద్వేగానికి గురయ్యారు. తన పోరాటానికి వయనాడ్ నియోజకవర్గ ప్రజలు ఎంతో మద్దతిచ్చారని గుర్తు చేసుకున్నారు.


# జనసేన ఆచితూచి అడుగులు

కాకినాడ, జూన్ 18, ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంలో జనసేన పార్టీ పోషించింది కీలక పాత్ర. ఇక ప్రభుత్వం నడపడంలోనూ దాన్ని కొనసాగించాలి. పొత్తులో ఉన్నంత మాత్రానా టీడీపీ నాయకత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి "డూ డూ బసవన్న" లాగా జనసేన తలూపడం శోభించదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగేట్టు, ప్రభుత్వంపై అవసరం మేర ఒత్తిడి తీసుకురావాల్సి ఉంటుందిముఖ్యమంత్రి తర్వాత ఉపముఖ్యమంత్రిదే రెండో స్థానం అనుకుంటారు చాలామంది. అయితే రాజ్యాంగంలో ఉపముఖ్యమంత్రి పదవి గురించి ఏ ప్రస్తావనా లేదు. ఈ రాజకీయ పదవికి సంబంధించి చరిత్రను పరిగణనలోకి తీసుకుంటే, ఉపముఖ్యమంత్రికి అన్ని అధికారాలు ఇచ్చిన దాఖాలాలు ఏ రాష్ట్రంలోనూ లేవు. అంతకముందు జగన్ మంత్రివర్గంలో పని చేసిన ఉపముఖ్యమంత్రులు అయినా, తెలంగాణలో కేసీఆర్ మంత్రివర్గంలో పని చేసిన ఉప ముఖ్యమంత్రులైనా నెంబర్ 2 అంటే ఎవరైనా ఒప్పుకుంటారా? ఉపముఖ్యమంత్రి అంటే, ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిలా వ్యవహరించాలి కానీ, ముఖ్యమంత్రి చెప్పింది చేయడానికే అనే పరిస్థితి తీసుకొచ్చారు. తనకు కేటాయించిన శాఖను నిర్వహించే మరే ఇతర మంత్రికి, ఉప ముఖ్యమంత్రికీ తేడా లేని స్థితిని తెచ్చిపెట్టారు. ఈ పరిస్థితిని పవన్ కళ్యాణ్ మార్చాలి! పరిపాలన నిర్ణయాల్లో సమాన బాధ్యత తీసుకోవాలి. 2019 నుంచి '24 వరకు పవన్ కళ్యాణ్ ఎక్కడికెళ్లినా... డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఊరువాడా ప్రచారం చేశారు. కూటమి మేనిఫెస్టో ప్రజాగళంలో కూడా "అన్నా / డొక్కా సీతమ్మ" క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని రాతపూర్వక హామీ ఇచ్చారు. కానీ, సీఎం చంద్రబాబు సంతకం చేసిన అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ జీవోలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ల ప్రస్తావనే లేదు! అయినా, డొక్కా సీతమ్మ క్యాంటీన్లు కూడా పెట్టాలని జనసేన నాయకులు ఒత్తిడి చేయకపోవడం... జనసేన రాజీ ధోరణికి అద్దం పడుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో కేవలం మూడు మంత్రి పదవులకే జనసేన పార్టీ ఒప్పుకోవడం పట్ల పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో అభిమానుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కామన్ పొలిటికల్ ప్రోగ్రాం (సీపీపీ)కి పట్టుబట్టకుండా జనసేన నాయకత్వం ఇదే విధంగా రాజీ పడుతూ పోతే, చివరికి తెలుగుదేశం తమ పార్టీని కబళిస్తుందని వారు భయపడుతున్నారు. టీడీపీకి జనసేన 'బీ టీం' అనే ముద్ర వేయించుకోవడానికి వారేమాత్రం ఇష్టపడటం లేదు. ఎందుకంటే, దేశ రాజకీయాలను గమనిస్తే, పాలక కూటముల్లోని ప్రధానపార్టీకి 'బీ టీం' అని ముద్ర వేసుకున్న ఏ పార్టీ భవిష్యత్తులో బతికి బట్టకట్టలేదుజనసేన ఇప్పుడు ధృతరాష్ట్ర కౌగిలిలో ఉందని మర్చిపోకూడదు. టీడీపీ వాళ్లు, జనసేన ఎదగొద్దు, పెరగొద్దనే గోడచాటున ఎత్తులు వేస్తారు. ఇటువంటి విషయాల్లో వారు సిద్ధహస్తులు కూడా! బీజేపీతో టీడీపీ ఇప్పటికే పలుమార్లు పొత్తుపెట్టుకుంది. అయినా, తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని ఎదగనీయకుండా చేయడంలో తెలుగుదేశం విజయం సాధించింది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని తన ఉనికిని, ఆత్మగౌరవాన్ని వదులుకోకుండా జనసేన ఎదిగేందుకు ప్రయత్నించాలి. లేదంటే, ఆ ఖాళీలో వైఎస్సార్సీపీకి లేదా కాంగ్రెస్ కి రాజకీయ పునర్జన్మ లభిస్తుంది!! గోదావరి జిల్లాల్లో కాపులు, బీసీలు, దళితుల మధ్య తరతరాల వైరం ఉన్నా... దానిని పక్కనపెట్టి మూకుమ్మడిగా జనసేనకు మద్దతిచ్చారు. కానీ, పవన్ కళ్యాణ్ తాను చెప్పిన సామాజిక న్యాయం అనే సూత్రాన్ని పాటిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. జనసేన నుంచి గెలిచిన ఇద్దరు ఎంపీలు కాపులే. గెలిచిన 21 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది కాపులు, ముగ్గురు బీసీలు, ముగ్గురు ఎస్సీలు, ఇద్దరు ఎస్టీలు, ఒకరు క్షత్రియ, ఒకరు కమ్మ, ఇంకొకరు బ్రాహ్మణ సామాజికవర్గం వారు ఉన్నారు. ఎన్నికల్లో జనసేన పోషించిన పాత్ర చాలా పెద్దది. రాజమండ్రి జైలు ముందు, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటించి టీడీపీ కార్యకర్తల్లోనూ ఉత్సాహాన్ని నింపారు. దీంతో, సంస్థాగతంగా బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ తన సంస్థాగత బలాన్ని జనసేనకు ఇచ్చింది. ఫలితంగా ఓట్ల బదిలీ సక్రమంగా జరిగి జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందిఅధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంస్థాగతంగా... గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు లేకపోతే పార్టీ పేకమేడలా కూలిపోతుంది. దీనిని దృష్టి లో పెట్టుకుని టీడీపీకి 'బి' టీంగా ఉంటారా? లేక పాలనలో కీలక భూమిక పోషిస్తూ, సామాజిక న్యాయం పాటిస్తూ, స్వతంత్రంగా పార్టీని విస్తరించి ఒక శక్తిగా ఎదుగుతారా? అనే ప్రశ్నకు సమాధానం జనసేన నాయకత్వం చేతుల్లోనే ఉంది.

# కబ్జాలో అగ్రిగోల్డ్ భూములు

విజయవాడ, జూన్ 18, ఖాతాదారుల్ని నట్టేట ముంచిన అగ్రిగోల్డ్ డిపాజిట్ల వ్యవహారంలో సిఐడి దర్యాప్తు సాగుతుండగానే అటాచ్ చేసిన భూముల్ని కబ్జా చేసేందుకు రాజకీయ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో దాదాపు 3వేల గజాల భూమిని ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన మాజీ మంత్రి తనయుడి పేరిట తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. ఖాతాదారుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా డిపాజిట్లు సేకరించిన వ్యవహారంలో 2015 నుంచి కేసులు నమోదు అవుతున్నాయి. నాలుగైదు రాష్ట్రాల్లో విస్తరించిన అగ్రిగోల్డ్ వ్యవహారంలో దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలో అగ్రిగోల్డ్ వ్యవస్థాపకులు సంపాదించిన స్థిర, చరాస్తుల్ని సిఐడి జప్తు చేసింది. అగ్రిగోల్ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న భూముల్ని సిఐడి అటాచ్ చేసింది. అలాంటి భూముల్లో విజయవాడ రూరల్ మండలం సర్వే నంబర్ 87లో ఉన్న 3వేల గజాల భూమి కూడా ఉంది. అగ్రిగోల్డ్ వ్యవస్థాపకుడు అవ్వా రామారావు తండ్రి అప్పారావు పేరిట ఈ భూమిని 2002లో కొనుగోలు చేశారు. ఆయన తన మనుమళ్ల పేరిట ఆ భూమిని రిజిస్టర్ చేశారు. 2005లో సర్వే నంబర్ 88 పేరుతో 3వేల గజాల భూమిని ఒకరు రిజిస్ట్రేషన్ జరగ్గా దానిని మాజీ మంత్రి కుమారుడు కొనుగోలు చేసినట్టు డాక్యుమెంట్లు సృష్టించారు. ఈ క్రమంలో అవ్వా అప్పారావుకు చెందిన 3వేల గజాల భూమినే తమ భూమి పేర్కొంటూ ఫెన్సింగ్ వేశారు. అగ్రిగోల్డ్ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత సిఐడి అటాచ్ చేసిన భూముల్లో సర్వే నంబర్ 87లో ఉన్న భూమి కూడా ఉంది. తమ భూమిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో బాధితులు రూరల్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. సర్వే తర్వాత లిటిగేషన్ సృష్టించడానికి సర్వే నంబర్ 92ను తెరపైకి తెచ్చినట్టు తాసీల్దార్ ధృవీకరించారు. మాజీ మంత్రి తనయుడి పేరుతో రిజిస్టర్ చేసిన భూముల్లో సర్వే నంబర్లను మార్చినట్టు గుర్తించి నివేదిక రూపొందించారు. ఈ వ్యవహారంపై సిఐడి కేసు నమోదు చేసే సమయానికి గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన ఐపీఎస్ అధికారి తాను సెటిల్ చేస్తానంటూ సర్ది చెప్పి ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నట్టు తెలుస్తోంది. అప్పటికే ఎన్నికల హడావుడి ఉండటం, రాజకీయంగా ఇబ్బందులు ఎదురవుతాయి, వచ్చేది తమ ప్రభుత్వమే కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చి ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నట్టు తెలుస్తోంది. సిఐడి అటాచ్మెంట్లో ఉన్న భూమిని కబ్జా చేసిన భూమిని అధికార పార్టీ నాయకుడు కబ్జా చేశాడని తెలిస్తే విమర్శలు వస్తాయనే ఉద్దేశంతో ఇలా చేసినట్టు తెలుస్తోంది. మాజీ మంత్రి కుమారుడి పేరుతో కబ్జా చేసిన భూమిని ఆ తర్వాత విజయవాడ కార్పొరేషన్లో కీలకంగా ఉన్న మహిళా కార్పొరేటర్ అనుచరుల పేర్లకు కొంత భూమిని బదలాయించారు. మొత్తం వ్యవహారంలో అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉండటంతో గుట్టు చప్పుడు కాకుండా దానిని దక్కించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆ భూమిలో అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో వెనక్కి తగ్గినట్టు తెలుస్తోంది. చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో దాడికి ప్రయత్నించిన సదరు నాయకుడు ఎన్నికలకు ముందే భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినా ఫలించలేదని తెలుస్తోంది.

# వైఎస్ జగన్ నివాసం వద్ద ప్రైవేటు సెక్యూరిటీ



గుంటూరు, జూన్ 18,ఏపీలో పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నివాసం వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. నివాసం వద్ద పోలీసు సెక్యూరిటీని ప్రభుత్వం తొలగించింది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. దాదాపు 30మందితో కొత్తగా సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తాడేపల్లిలోని ఆయన నివాసం ముందు నుంచి సామాన్య ప్రజలు వెళ్లకుండా పోలీసులు కట్టడి చేశారు. ఆ ప్రాంతంలో ఆంక్షలు విధించారు. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు 1.5 కిలో మీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేది. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ ఇంటి ముందున్న రోడ్డుపై ఆంక్షలు తొలగించింది. దీంతో ఆ రోడ్డు ఉండవల్లి నుంచి మంగళగిరి వెళ్లేందుకు అందుబాటులోకి వచ్చింది. స్థానిక ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు జగన్ నివాసం వద్ద మార్గాల్లో బారికేడ్లు తొలగించింది. రహదారికి రెండు వైపులా పోలీసు చెక్ పోస్టులు ఉంచింది. దీంతో ఆ ప్రాంతాల గుండా ప్రజల రాకపోకలు మొదలయ్యాయి. జగన్ నివాసం వద్ద పోలీస్ సెక్యూరిటీని కూడా ప్రభుత్వం తొలగించడంతో ప్రైవేట్ సెక్యూరిటీతో భద్రతను ఏర్పాటు చేశారు. దాదాపు 30మంది కొత్త వారితో జగన్ నివాసం వద్ద సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు. తాజా మాజీ మంత్రులకు సెక్యూరిటీని వెనక్కి తీసుకుంటోంది టిడిపి ప్రభుత్వం. ఈ పరిణామాలన్ని నిశితంగా గమనిస్తున్నారు మాజీ సీఎం జగన్. ఆయన సీఎంగా ఉన్నప్పుడు భారీ భద్రత ఉండేది. ఇంటి నుంచి జగన్ బయలుదేరితే పోలీసులు భారీ ఎత్తున ఉండేవారు. 75 నుంచి 100 మంది పోలీసులు కనిపించేవారు. అయితే అధికారం పోయిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తగ్గారు. అటు ఓడిపోయిన మంత్రుల సెక్యూరిటీని ప్రభుత్వం ఉపసంహరించుంటోంది. ఇప్పటికే చాలామందికి భద్రత తొలగించింది. ఈ లెక్కన మాజీ సీఎం జగన్కు సైతం భద్రత సిబ్బంది తగ్గే అవకాశం ఉంది. ఒకవేళ సెక్యూరిటీ కుదిస్తే లేనిపోని సమస్యలు వస్తాయని వైసిపి భావిస్తోంది. అందుకే భారీ ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని జగన్ డిసైడ్ అయినట్లు సమాచారం. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పట్లో చంద్రబాబుకు సెక్యూరిటీని కుదించింది. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబుకు 125 మందికి పైగా పోలీసులు ఉండేవారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భద్రతా సిబ్బంది సంఖ్య 75 కు తగ్గింది. అప్పట్లో దీనిపై టిడిపి న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించింది. గత ఐదేళ్లుగా జరిగిన పరిణామాలతో,కోర్టు ఆదేశాలతో చంద్రబాబు భద్రతను పెంచాల్సి వచ్చింది. పుంగనూరు ఘటన తర్వాత నేషనల్ సెక్యూరిటీ గార్డ్ చంద్రబాబు భద్రతపై పునసమీక్షించింది. అటు కోర్టు ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం సైతం భద్రతను పెంచాల్సి వచ్చింది. అయితే చంద్రబాబులా జగన్ పరిస్థితి లేదు. ఎందుకంటే వైసీపీకి విపక్ష హోదా కూడా దక్కలేదు.

# బిచాణా ఎత్తేసిన సలహాదారులు

గుంటూరు?, జూన్ 18, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా అన్ని విధాలుగా భ్రష్టు పట్టించి, వైసీపీ ఓటమిలో తమ వంతు పాత్ర పోషించిన సలహాదారులు ఎవరు ఇప్పుడు తాడేపల్లిలో కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. లెక్కకు మిక్కిలిగా తిష్ట వేసిన సలహాదారులు ఐదేళ్లలో ప్రభుత్వానికి ఏమి సలహాలు ఇచ్చారో ఎవరికి తెలీదు కానీ వైసీపీ పరాజయం పాలైన వెంటనే పత్తా లేకుండా పోయారు. గత ఐదేళ్లలో ఉపాధి హామీ పథకంలో భాగంగా సొంత వారికి పెద్ద ఎత్తున సలహాదారుల పోస్టుల్ని వైసీపీ కట్టబెట్టింది. వారిలో చాలామంది నామమాత్రంగా సర్దుకుపోయినా నలుగురైదుగురు మాత్రం బాగా పెత్తనం చెలాయించారు. ప్రజా ప్రతనిధులు మొదలుకుని, మంత్రుల వరకు అంతా తమ చెప్పు చేతల్లో ఉండేలా సాగించుకున్నారు. మంత్రులు, సీనియర్ పొలిటిషియన్లైనా తాము చెప్పిందే చేయాలని, గీటు దాటితే అధినేత పేరుతో బెదిరింపులకు పాల్పడే వారు. ప్రెస్ మీట్లో తాము రాసిచ్చిన దానికంటే ఒక్క లైన్ కూడా అదనంగా మాట్లాడ్డానికి వీల్లేదని హుకుం జారీ చేసేవారు. ఎవరైనా స్వతంత్రంగా మాట్లాడారంటే వారి మీద లేనిపోనివి నూరిపోయడం పరిపాటిగా ఉండేది. ఇక ఐదేళ్లలో రెండు విడతల్లో దాదాపు 50మంది మంత్రి పదవుల్లో ఉన్నా వారిలో ఒక్కరి పేరును జనం గుర్తుంచుకోలేక పోవడానికి సుప్రీం మినిస్టర్ కారణమనే ఆరోపణలు ఉన్నాయి. ఏ మంత్రి ఏమి చేయాలన్న, ఏ శాఖలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న సదరు సలహాదారుడికే బాధ్యత అప్పగించేవారు. ఫక్తు ప్రాంతీయ పార్టీగా వైసీపీని నడిపించి బొక్కబొర్లా పడ్డానికి సదరు సలహాదారుడే కారణమనే విమర?శలు ఉన్నాయి. అధికారంలో ఉండగా పార్టీ కోసం పనిచేసిన వారు, సాధారణ కార్యకర్తలు, అభిమానుల్ని పూర్తిగా దూరం చేసేసి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్కు మాత్రమే పరిమితం చేయడంలో కొందరు సలహాదారుల పాత్ర ఉంది. కాగితాలపై రాసిచ్చిన వాటిని మాత్రమే చదవడానికి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని పరిమితం చేయగలిగారు. ఐదేళ్లలో మీడియాతో మాట్లాడకుండా, ప్రశ్నించే అవకాశమే ఎవరికి దక్కనివ్వకుండా చేయడంలో ఇలాంటి సలహాదారులే ప్రధాన పాత్ర పోషించారు. ఇక క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతుందో తెలియనివ్వకుండా అంతా బాగుందనే నివేదికలతో మరికొందరు నిండా ముంచినట్టు తాడేపల్లిలో ప్రచారం జరుగుతోంది. సర్వేలు, నివేదికల పేరిట కోట్లు కూడబెట్టకోవడం వెనుక కూడా కొందరు సలహాదారుల ప్రమేయం ఉంది. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో అధికారాన్ని నిలబెట్టుకోవడం కూడా ముఠాలుగా జట్టుకట్టి జగన్ను నిండా ముంచేశారనే వాదనలు ఉన్నాయి. ప్రధానంగా ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా వీరు పనిచేశారనే విమర?శలు ఉన్నాయి. అధికార పార్టీ తరపున గత ఏడాదిన్నర కాలంలో సాగిన ప్రచారంలో కూడా సిఎంఓలో పనిచేసిన వ్యక్తులే బినామీ పేర్లతో సొమ్ము కూడబెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ఏ రాష్ట్రంలో లేనంత పేలవమైన పబ్లిసిటీ, పిఆర్ వ్యవస్థను నడిపిన సిఎంఓగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచిపోయింది. ఐదేళ్లలో రెండు మూడు తప్ప ప్రెస్ మీట్లు కూడా నిర్వహించలేని స్థితికి జగన్ను నెట్టేయడంలో అధికారులు, జగన్ నమ్ముకున్న వారు కీలక పాత్ర పోషించారు. ఇలాంటి సలహాదారుల్లో పలువురు ఇళ్లు కూడా ఖాళీ చేసి తాడేపల్లి నుంచి మాయం అయిపోయారు. ఇలా ఐదేళ్లుగా అందర్నీ దూరం చేసిన వారిలో చాలామంది అధికారం పోగానే కాగానే తాడేపల్లి నుంచి బిచాణా ఎత్తేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బీరాలు పలికిన వారు కనీసం ఫోన్లకు కూడా అందుబాటులో లేకుండా పోయారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఐదేళ్లు కళ్లు మూసుకుంటే మళ్లీ అధికారంలో వస్తామని వైసీపీ అధ్యక్షుడు జగన్ చెబుతున్నా, పార్టీ కోసం నిలబడేలా ఎందరిని మిగుల్చుకున్నారనే ప్రశ్న తలెత్తుతోంది.

# సూర్య భగవాన్ దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం

లవిభారే న్యూస్ జూన్ 17.. కర్నూలు ప్రతినిధి శనివారం జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా మన కర్నూలు శ్రీ సూర్య నారాయణ స్వామి వారి ఆలయం లో శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతం జరుగుతుంది..కావున భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ సత్య నారాయణ స్వామి వారి కృపకు పాత్రులై, అభీష్ట సిద్ది ని పొందగలరు..గమనిక:- ప్రధానంగా వ్రతం చేయదలచినవారు దయచేసి ఉదయం 9:30గంటలకు గుడి లో సిద్ధంగా ఉండగలరు..వ్రతం ఉదయం9:45గంటలకు ప్రారంభంఅవుతుంది..దయచేసిభక్తులు సహకరించగలరు.వ్రతం ప్రధానంగా- 1116/-వ్రత సంకల్పం- 116/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ గూగుల్ పే మరియు ఫోన్‌పే - 7995202082 8896123777

## స్వాతి నక్షత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 18-తెలుగు పేటలో వెలసిన శ్రీ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానం యందు మంగళవారం స్వాతి నక్షత్రం పర్వదినాన స్వామి వారి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. "శ్రీ నృసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం" పురస్కరించుకుని ఆలయం లో అర్చకులు ఉదయం 6:30గం లకు మూలమూర్తి "శ్రీ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి" వారి పంచామృత అభిషేకం మరియు స్నపన తిరుమంజనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . భక్తులు ఆలయం లో స్వామి వారి అభిషేకం కార్యక్రమం తిలకించి, మహా మంగళహారతి స్వీకరించి తదుపరి స్వామి వారి నైవేద్యం స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేసామని కమిటీ సభ్యులు తెలిపారు

# పట్టణంలో నిత్యం లీకులే



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 18 – పట్టణంలో నిత్యం లీకులతో కలుషిత నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం తాగు నీటికి పైప్ లైన్ వేసారు. అందుకు సంబంధించి ప్రధాన ఐరన్ పైప్లైన్లను భూమి లోపల వేసారు. ఎస్ బీ ఐ కాలనీ లో గతంలో లీకు అయిన చోటే మళ్లీ లీక్ అవుతున్నాయి . ఈ నేపథ్యంలో పైపులైన్లు పాతవి కావడం వల్ల భూమి లోపల అవి తుప్పు పడుతున్నాయి. దీని వల్ల నిత్యం ఎక్కడో ఒక చోట లీకులు కావడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతోంది.''అత్యధికంగా మురుగు కాలువల వద్దే" పురపాలికలోని తాగునీటి కుళాయిలు దాదాపు మురుగు కాలువల్లోనో, వాటి పరిసరాల్లోనో ఉన్నాయి. పైపులు లీకైన సందర్భాల్లో మురుగు నీరు నిస్సందేహంగా వాటిల్లో కలుస్తున్నాయి. గతంలో నూనెపల్లె ప్రాంతంలో ఇటువంటి దారుణ పరిస్థితి నెలకొని కలుషిత నీరు తాగి పలువురు ఆసుపత్రి పాలయ్యారు . మురుగు నీరు కలుషితంపై అధికారులు స్పందించాల్సి ఉంది.

# ఘనంగా ఖండే శ్యాంసుంధర్ లాల్ పుట్టిన రోజు వేడుకలు







విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 18- మంచితనానికి మారుపేరు, సౌమ్యుడు, స్నేహశీలి, అందరివాడు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. నంద్యాల 12వ వార్డు కౌన్సిలర్. ఖండే శ్యాంసుందర్ లాల్ జన్మదిన వేడుకలను అటు రాజకీయ నాయకులు. ఇటు జర్నలిస్టులు. ఆర్యవైశ్య సంఘం నాయకులు. ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతోజీవించాలని పలువురు కోరారు

# సెంట్రల్ టీంకు పంట నష్టాన్ని వివరించండి :జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 18 – గత సంవత్సరం రబీ సీజన్ లో పంట నష్టపోయిన వివరాలను ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంకు స్పష్టంగా నివేదించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన చాంబర్లో కేంద్ర కరువు బృంద పర్యటనపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర బృందం టీమ్ లీడర్, న్యూఢిల్లీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండేచర్ డైరెక్టర్ చిన్మయ గాట్మేర్ (ఐఏఎస్), తాగు నీరు, పారిశుద్ధ్యశాఖ డిప్యూటీ అడ్వైజర్ (పీహెచ్) ఆషిస్ పాండే, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ అరవింద కుమార్ సోని సభ్యుల బృందం ఈ నెల 20వ తేదీన జిల్లాకు రానుందని, కేంద్ర కరవు బృందం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, కరవు తీవ్రతను ఆ బృంద పరిశీలకులకు సమగ్రంగా వివరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. కరువుకు సంబంధించి 13 మండలాల్లో 36,389 హెక్టార్లలో పప్పు సెనగలు, 4,116 హెక్టార్లలో మినుములు, 2,076 హెక్టార్లలో పొగాకు, 12,908 హెక్టార్లలో జొన్న పంటలకు జరిగిన నష్టాన్ని స్పష్టంగా, అర్థమయ్యే రీతిలో ఇంటర్ మినిస్టీరియల్ టీంకు వివరించాలన్నారు. తమ్మరాజు పల్లి లోని వాటర్ స్కీము, కోయిలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామం, ఉయ్యాలవాడ మండలంలోని హరివరం గ్రామాలలో కేంద్ర కరవు బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న నేపథ్యంలో వివిధ పంటలను సాగు చేసి నష్టపోయిన రైతులతో ముఖాముఖి నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి నష్టపోయిన పంటల ఫోటోలను ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించాలన్నారు. అలాగే పశు గ్రాస కొరత వల్ల తగ్గిన పాల ఉత్పత్తి, కరువు మండలాల్లో కూలీలకు కల్పించిన పనులు, ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా, రబీలో సాగుకు సరఫరా చేసిన సాగునీటికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు నివేదికలను సిద్ధం చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై దృష్టి సారించండి

## మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 18 – వార్డుల్లో ప్రజలు ఇచ్చిన పారిశుధ్యఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పారిశుధ్యం, మురికినీటి కాలువలు, వీధిలైట్లు, నీటి సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణలో మెరుగైన పారిశుధ్యం ఎంతో కీలకమన్నారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. తక్షణ పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు సిబ్బంది కి తగు సూచనలు చేశారు . కాలువల్లో మురికి నీరు నిల్వ లేకుండా నీరు పారే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే 34 వార్డు సచివాలయం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రేషన్ పంపిణీ గురించి ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పల్లెలకు విద్యార్థి బస్సులను కేటాయించాలి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూన్ 18 డోన్ లో ఉన్నటువంటి ప్రభుత్వ మోడల్ స్కూల్ , గర్ల్స్ హై స్కూల్, పాతపేటలోని ప్రభుత్వ పాఠశాలలకు మరియు ఇంటర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలకు డోన్ మరియు ప్యాపిలి మండలాల నుంచి చదువుకోవడానికి అనేకమంది విద్యార్థులు వస్తున్నారు అయితే ఇప్పటికే పాఠశాలలు ప్రారంభం అయినప్పటికీ ఇంకా ఇప్పటివరకు విద్యార్థి బస్సులను కేటాయించకపోవడం చాలా బాధాకరమని అయితే ఇప్పటికైనా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విద్యార్థుల పట్ల వారి ఇబ్బందుల పట్ల ఆలోచించి వెంటనే విద్యార్థి బస్సులను అన్ని గ్రామాల నుంచి ప్రారంభించాలని డోన్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు తెలుగు విజయ్ కుమార్ ,షేక్ షాహిద్ డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం అయింది. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల పట్ల చాలా నిర్లక్ష్యం వహించిందని అయితే ఎన్నోసార్లు విద్యార్థుల బస్సులను కేటాయించాలని అడిగినప్పటికీ వారి నుంచి ఎటువంటి సమాధానం రాలేదని. విద్యార్థులకు హాస్టల్లో ఉండటానికి సరైన సౌకర్యం లేదని అయితే ఖాళీగా ఉన్న పాత మున్సిపల్ ఆఫీస్ ను ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ఇంటర్ మరియు డిగ్రీ బాయ్స్ కు కేటాయించాలని అడిగిన వారు పట్టించుకోలేదని అయితే గత ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఏమాత్రం కనికరం లేకుండా కఠినంగా ప్రవర్తించడమే వారి ఓటమికి కారణమైందని వారు తెలిపారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వంలోనైనా విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి కావలసిన సౌకర్యాలను విద్యార్థులకు ప్రభుత్వం అందజేయాలని ఇందులో భాగంగా విద్యార్థులకు విద్యార్థి బస్సులను హాస్టల్లో ఉండి చదువుకునే వారికి ప్రభుత్వ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సుధాకర్ రెడ్డి ని కోరగా వారు సానుకూలంగా స్పందించి విద్యార్థులకు కావలసినటువంటి సౌకర్యాలను సమకూర్చామని హామీ ఇవ్వడం జరిగింది

# ప్రయాణికులతో ప్రయాణించిన కోట్ల ....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూన్ 18 పట్టణంలో ఆర్టీసీ డిపో నందు నూతనంగా డోన్ నుండి విజయవాడ డోన్ నుండి తిరుపతి వరకు సూపర్ లగ్జరీ సర్వీస్ లను మంగళవారం ఉదయం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. డోన్ డిపో అధికారులు టిడిపి శ్రేణులతో నూతన బస్సులో పాత బస్టాండు వరకు కలిసి ప్రయాణించిన కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేసిన ప్రజలు ప్రయాణికులు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఆర్టీసీ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలుణ్ణి తల్లి చెంతకు చేర్చిన స్ఫూర్తి.....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జూన్ 18 డోన్ మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన నాలుగేళ్ల శ్రీధర్ అనే బాబు మంగళవారం నాడు తన తల్లితో పాటు డోన్ పట్టణానికి పని నిమిత్తం వచ్చాడు. డోన్ కి వచ్చాక అనుకోకుండా బాబు తప్పిపోయి హైవేలో తిరుగుతూ ఉండగా స్థానికులు రూరల్ పోలీస్ వారికి అప్పజెప్పి విషయాన్ని స్ఫూర్తి టీమ్ కి సమాచారం అందివ్వగా స్ఫూర్తి సభ్యులు, డోన్ రూరల్ పోలీస్ వారు బాబు ఫొటోను సామాజిక మధ్యమాల్లో పోస్ట్ చేయగా వాట్సాప్ గ్రూప్స్ లో ఆ పోస్ట్ చూసిన బాబు సమీప బంధువుల ద్వారా సమాచారం తెలుసుకున్న బాబు తల్లి లక్ష్మి పోలీస్ స్టేషన్ కి రావడంతో పోలీస్ వారు ఆమెను విచారించి బాబుని ఆమెకు అప్పగించడం జరిగింది. బాబుని చూశాక తల్లి స్ఫూర్తి సభ్యులకు, పోలీస్ వారికి కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం తప్పిపోయిన చిన్న బాబుని తల్లి చెంతకు చేర్చడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సీసంగుంతల మధుని, సంస్థ సభ్యులను రూరల్ యస్ఐ సుధాకర్ రెడ్డి అభినదించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది భీమరాజ్, స్ఫూర్తి సభ్యులు పాల్గొన్నారు

# కోట్లకు ఘన స్వాగతం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూన్ 18 డోన్ పట్టణంలోని తారకరామానగర్ లో మంగళవారం ఉదయం పర్యటనలో భాగంగా కోట్లకు ఘన స్వాగతం లభించింది స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొంటూ వాటిని తక్షణమే పరిష్కారం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, కోట్రికే ఫణి రాజ్, భాస్కర్ నాయుడు, వలసల రామకృష్ణ, కోట్రికే హరికిషన్, వడ్డే మహారాజ్, బుక్ స్టాల్ మల్లీ టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు పంపిణీ...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూన్ 18 డోన్ మండల పరిధిలోని దేవరబండ గ్రామంలో మంగళవారం పాఠశాల హెడ్మాస్టర్ గంగాధర్ గౌడ్ ఆహ్వానం మేరకు గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈ. వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190